అభివృద్ధికి దూరంగా..

సమస్యల నిలయంగా టీఎన్‌జీఓ 2వ లైన్ కాలనీ

- అంతర్గత రోడ్లు, డ్రెయినేజీలు లేక ఇబ్బంది
- ఊపిరి ఆడనివ్వని డంపింగ్‌యార్డు
- రోడ్ల మీదే కంపచెట్లు..



ఇళ్ల మధ్య ఖాళీ స్థలంలో నిలిచిన నీరు

ఖమ్మంరాపర్తినగర్: ఖమ్మం కార్పొరేషన్‌లో అంతర్భాగంగా ఉన్న ఒకటో డివిజన్ రాపర్తినగర్ టీఎన్‌జీవో 2వ లైన్(డి) కాలనీ జిల్లా కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్నా అభివృద్ధికి నోచుకోవడం లేదని కాలనీవాసులు వాపోతున్నారు. ఈ కాలనీలో సుమారు 300 ఇళ్లు ఉన్నాయి. ఇక్కడ పదవీ విరమణ పొందిన, ప్రస్తుతం పనిచేస్తున్న ఉద్యోగులు ప్రతీ ఏడాది నూరుశాతం పన్నులు చెల్లిస్తుంటారు. కాలనీలో అంతర్గత రోడ్లు, డ్రెయినేజీలు లేవు. రోడ్ల మీద కంపచెట్లు మొలిచి గుంతలు ఏర్పడటంతో పశువులు, పందులు స్థావరాలు ఏర్పరచుకున్నాయి. ఇక వర్షాకాలం, చలికాలం దోమల బెడద తీవ్రంగా ఉంది. కాలనీ సమస్యలపై అనేకసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. కాలనీ ఏర్పడి 15 ఏళ్లయినా అభివృద్ధి గురించి ఎవరూ పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. కార్పొరేషన్‌లో మొదటి డివిజన్ అయినా.. అభివృద్ధిలో మాత్రం చివరి స్థానమే అని స్థానికులు అంటున్నారు.

డంపింగ్‌యార్డుతో ఇబ్బందులు..

ఈ కాలనీ పక్కనే డంపింగ్‌యార్డు ఉంది. నగరంలోని చెత్తమొత్తాన్ని ఈ యార్డులోనే డంపింగ్ చేస్తుంటారు. ఇక్కడి వ్యర్థాలతో పొగ, గాలితో దుర్వాసన వస్తుండటంతో ఊపిరి కూడా ఆడటం లేదని స్థానికులు చెబుతున్నారు. అనేక మంది శ్వాసకోశ వ్యాధులకు గురవుతున్నారు. గతంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ఖమ్మం వచ్చిన సందర్భంగా స్థానికులు ఆందోళనకు దిగగా.. ముఖ్యమంత్రి స్పందించి డంపింగ్‌యార్డును మూసేయాలని అధికారులను ఆదేశించారు. ఏడాదిన్నరగా డంపింగ్‌యార్డును మళ్లీ తెరవడంతో మళ్లీచెత్తను డంప్ చేస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. డంపింగ్‌యార్డులో నుంచి మురుగునీరు కాలనీ ఇళ్ల మధ్యలో నుంచి ప్రవహించడంతో దుర్వాసన, దోమలు ఎక్కువయ్యాయి. మురుగునీటితో రోడ్లు కూడా వేయలేని పరిస్థితి ఉండటంతో ఖాళీ ప్లాట్లలో నుంచి స్థానికులు రాకపోకలు సాగిస్తున్నారు. నిత్యం చెత్త బండ్లు రాపర్తినగర్ మెయిన్‌రోడ్డుపై వెళ్లడంతో రద్దీ పెరిగింది. దీనికి తోడు చెత్త బండ్లలోని చెత్త రోడ్డుపై పడి దుర్వాసన రావడం, అక్కడే పడ్డ చెత్త కుళ్లిపోతోంది. కాలనీకి ఇదొక్కడే మార్గం కావడంతో వాహనదారులు కూడా ఇబ్బందులు పడుతున్నారు.



కాలనీ పక్కనున్న డంపింగ్‌యార్డు

పాలేరులో ఓటు.. ఖమ్మంకు పన్ను..

రాపర్తినగర్ టీఎన్‌జీవో 2వ లైన్ (డి) కాలనీ వాసులది వింత పరిస్థితి. ఖమ్మం కార్పొరేషన్‌లో 1వ డివిజన్ కై కొండాయిగూడెంతోపాటు టీఎన్‌జీవో కాలనీ ఉంది. అసెంబ్లీ ఎన్నికలు వచ్చే సరికి పాలేరు నియోజకవర్గ పరిధిలో ఓటు హక్కు వినియోగించుకోవాలి. దీనివల్ల అటు ఎమ్మెల్యే పట్టించుకోక.. ఇటు కార్పొరేషన్ అధికారులు పట్టించుకోకపోవడంతో కాలనీ అభివృద్ధికి నోచుకోవడం లేదు.

పదేళ్లుగా అవస్థ పడుతున్నాం..



పదేళ్లుగా రోడ్లు, డ్రెయినేజీలు లేక అవస్థలు పడుతున్నాం. రాత్రి సమయంలో ఇంటికి వెళ్లాలంటే భయపడాల్సి వస్తోంది. మురుగు నీరు ఎక్కడబడితే అక్కడ చేరి దోమల బెడద ఎక్కువైంది. కాలనీలో విషజ్వరాలు వస్తున్నాయి. క్రమం తప్పకుండా పన్నులు కడుతున్నాం. అభివృద్ధి మాత్రం జరగడం లేదు.

– పగడాల నాగేశ్వరరావు, కాలనీ వాసి

డంపింగ్‌యార్డును మూసేయాలి



డంపింగ్‌యార్డు వల్ల కాలనీ వాసులం అందరం ఇబ్బంది పడుతున్నాం. దుర్వాసనను తట్టుకోలేకపోతున్నాం. బైపాస్ నుంచి మా కాలనీకి రావాలంటే చిరాకు వస్తోంది. డంపింగ్‌యార్డుకు నిత్యం చెత్త బండ్లు తిరగడం వల్ల ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ప్రధాన రోడ్డు వెంట చెత్త పడుతోంది. డంపింగ్‌యార్డును వెంటనే మూసి వేయాలి.

– తొండల సత్యనారాయణ, కాలనీవాసి

పట్టించుకోవడం లేదు



మా కాలనీ ఇబ్బందుల గురించి ఎవరూ పట్టించుకోవడం లేదు. అధికారులు ఇటు కన్నెత్తి చూడటం లేదు. మా కాలనీలో పరిస్థితులు దారుణంగా ఉన్నాయి. కోతుల బెడద తీవ్రంగా ఉంది. రోడ్లు సక్రమంగా లేవు. అయినప్పటికీ ఇక్కడ సమస్యలను గురించి వినవారు కూడా లేరు. కాలనీలో సమస్యలను పరిష్కరించాలి.

– పి.మహేష్ , స్థానికుడు

క్లుప్తంగా

అసత్య ప్రచారాలు చేస్తే కఠిన చర్యలు

ఖమ్మంరూరల్: సోషల్ మీడియాలో తప్పుడు పోస్టులు పెడుతూ అసత్య ప్రచారాలు, వ్యక్తిగత దూషణలు చేస్తే వారితో పాటు అడ్మిన్లపై కూడా చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని ఏసీపీ బస్వారెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. పోలీస్‌శాఖ ప్రతీరోజూ పరిశీలిస్తూ ఉంటుందని, ప్రతీ ఒక్కరూ పోస్ట్ చేసే ముందు ఆలోచించి చేయాలని లేనట్లయితే వారిపై గ్రూపు అడ్మిన్లను జైలుకు పంపుతామన్నారు.

గెస్ట్ లెక్చరర్ల పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

ఖమ్మం సహకారనగర్: నగరంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపకుల పోస్టులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డా.జి.పద్మావతి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలుగు–2, కామర్స్–2 సబ్జెక్టులను బోధించేందుకు అధ్యాపకులను నియమించనున్నట్లు తెలిపారు. సంబంధిత సబ్జెక్టులో పీజీలో 55 శాతం మార్కులు, ఎస్సీ, ఎస్టీలు అయితే 50 శాతం మార్కులు ఉన్న వారు అర్హులని పేర్కొన్నారు. పీహెచ్‌డీ ఉన్న వారికి, నెట్, సెట్ క్వాలిఫై అయిన వారికి ప్రాధాన్యత ఉంటుందని, ఆసక్తి కలిగిన వారు మంగళవారం సాయంత్రం 4 గంటల్లోపు కళాశాలలో దరఖాస్తు చేసుకోవాలని, అభ్యర్థులు ఈనెల 12 ఉదయం 11 గంటలకు కళాశాలలో జరిగే ఇంటర్వ్యూకు ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరుకావాలని పేర్కొన్నారు.

10న నిరసన ర్యాలీ

నేలకొండపల్లి: ఈ నెల 10న చేపట్టనున్న నిరుద్యోగ నిరసన ర్యాలీని జయప్రదం చేయాలని డీవైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి బొడ్డు మధు కోరారు. మండల కేంద్రంలో ఆదివారం జరిగిన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు... నిరుద్యోగులకు ఉపాధి, ఉద్యోగాలు కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు. ఖాళీగా ఉన్న ఉన్న పోస్టులకు సంబంధించి శ్వేత పత్రం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీను, నవీన్, సూర్యానారాయణ, పి.నాగేశ్వరరావు, మారుతి కొండలరావు పాల్గొన్నారు.

పీవైఎల్ మహాసభలను జయప్రదం చేయండి

తిరుమలాయపాలెం: మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఈ నెల 12,13 తేదీల్లో జరిగే పీవైఎల్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సంఘం పాలేరు డివిజన్ కార్యదర్శి గోకినపల్లి సురేష్ అన్నారు. ఆదివారం మండలంలోని పిండిప్రోలులో మహాసభల పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యువతకు ఉద్యోగాలు, ఉపాధి కల్పిస్తామని గద్దెనెక్కి పట్టించుకోలేదన్నారు. సంఘం మండల కార్యదర్శి మధు, గోకినపల్లి బోస్, పూజల మహేందర్, కార్తిక్, సురేష్, శ్రీకాంత్, రామారావు, రవి, సీమోన్ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ డీఏలు ప్రకటించాలి

ఖమ్మంమయూరిసెంటర్: ఐఆర్‌ను 15 శాతం, పెండింగ్‌లో ఉన్న మూడు డీఏలను తక్షణమే ప్రకటించాలని వైద్య ఆరోగ్యశాఖ జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు భాస్కర్ ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం స్థానిక మంచికంటి భవనంలో జరిగిన జేఏసీ సమావేశంలో 142 జీఓ వల్ల ఖమ్మం జిల్లాకు జరిగే నష్ట నివారణను నివారించేందుకు చేపట్టాల్సిన ప్రణాళికలపై చర్చించడం జరిగిందన్నారు. నాయకులు వెంకటరమణ, వేణుగోపాల్, ఏడుకొండలు, కృష్ణారావు, శ్రీకాంత్, అనిల్‌కుమార్, రాజేందర్, శేషుకుమార్, అప్పారావు, పురుషోత్తంరెడ్డి, చార్లెస్ లక్ష్మీనరసయ్య, కృష్ణ, రజని, పద్మ, నిర్మల, జ్యోతి, సూర్యం పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల జీతాలు పెంచాలి

ఖమ్మంమయూరిసెంటర్: మున్సిపల్ కార్మికుల జీతాలు పెంచాలని ఐఎఫ్‌టీయూ నగర అధ్యక్షుడు కంకణాల శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక రామనర్సయ్య విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటుచేసిన తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నగర కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. వేకువజామునే లేచి నగరాలను, పట్టణాల్లో పారిశుద్ధ్య పనులు చేస్తున్న కార్మికులకు కనీస వేతనం అందడం లేదన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నగర కార్యదర్శి దున్న గురవయ్య, ఉపాధ్యక్షుడు నారాయణ, నాయకులు కాంతయ్య, పార్దు, మోహన్‌రావు, వీరబాబు, దేవ, వెంకన్న పాల్గొన్నారు.

అనాథ శవానికి అంత్యక్రియలు

ఖమ్మం వైద్యవిభాగం: అన్నం సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం అనాథ శవానికి అంత్యక్రియలు నిర్వహించారు. త్రీటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో గుర్తు తెలియని మృతదేహం లభ్యం కాగా మృతదేహన్ని మార్చురీలో భద్రపరిచారు. పోలీసుల సమాచారం మేరకు మృతదేహన్ని స్వాధీనం చేసుకొని బల్లేపల్లిలోని వైకుంఠధామంలో అంత్యక్రియలు నిర్వహించారు. అన్నం అమరేశ్వరరావు, సిబ్బంది ఉన్నారు.

బదిలీ అయిన వెంటనే రిలీవ్ చేయాలి



మాట్లాడుతున్న నాగిరెడ్డి

ఖమ్మం సహకారనగర్: ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉపాధ్యాయ బదిలీలు పదోన్నతుల ప్రక్రియలో బదిలీ అయిన ఉపాధ్యాయులను వెంటనే తమ పాఠశాలలకు పంపించాలని టీపీటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.నాగిరెడ్డి కోరారు. ఆదివారం సంఘం కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల షెడ్యూల్ దగ్గర పడుతున్న నేపథ్యంలో ఉపాధ్యాయులను బదిలీ చేయాలన్నారు. ప్రభుత్వం చిత్తశుద్ధితో పదోన్నతులు, బదిలీలు చేపట్టాలన్నారు. టీ సమావేశంలో సంఘం వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి మనోహర్‌రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.విజయ్, నాయకులు ముత్తయ్య, వెంకటేశ్వరరావు, మల్లయ్య, వెంగళరావు, యాకూబ్ పాషా, రామారావు, గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం

ఖమ్మం మామిళ్లగూడెం: కిర్గిజిస్థాన్ దేశంలోని ఇంటర్నేషనల్ స్కూల్ ఆఫ్ మెడిసిన్‌లో ఎంబీబీఎస్ ఫైనల్ ఇయర్ చదువుతున్న బోనకల్లు మండలం గార్లపాడుకు చెందిన కనకపుడి నరసింహరావు కుమారుడు కీర్తికుమార్‌కు జాంబవ వారసులు గ్రూపు రూ.21,000లు ఆర్థిక సాయం అందజేసింది. ఆదివారం ఖమ్మం అంబేడ్కర్ భవన్‌లో మాదిగ సామాజిక ఉద్యమకారుల చేతుల మీదుగా కీర్తి కుమార్ తల్లి తండ్రులకు అందజేశారు. నాయకులు బచ్చల కూర వెంకటేశ్వర్లు, కందులబాబు, రామ్మూర్తి, రవి, కె.వెంకటేశ్వర్లు, శ్రీను, కన్నారావు, కృష్ణ, తిరుపతిరావు, నాగేశ్వరరావు, కిరణ్, అంబేడ్కర్ మహేష్‌బాబు, కరాటే రాము, నరేష్, కిషోర్, నాగేంద్రబాబు, నాగరాజు, నర్సింహరావు తదితరులు పాల్గొన్నారు.



ఆర్థిసాయం అందజేస్తున్న దృశ్యం

కాంగ్రెస్ గెలుపు ఖాయం



బుద్ధారంలో ప్రచారం నిర్వహిస్తున్న ప్రసాద్‌రెడ్డి

నేలకొండపల్లి: పాలేరులో కాంగ్రెస్ గెలుపు ఖాయమని పార్టీ నాయకులు పొంగులేటి ప్రసాద్‌రెడ్డి అన్నారు. మండలంలోని రాయగూడెం, బుద్ధారం గ్రామాల్లో ఆదివారం గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమం నిర్వహించారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీ హామీల పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు....రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని, పాలేరులో భారీ మెజార్టీతో కాంగ్రెస్ ను గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నెల్లూరి భద్రయ్య, ఆరెకట్ల గురవయ్య, కుక్కల హనుమంతరావు, కొడాలి గోవిందరావు, చెరువు స్వర్ణ, బోయిన వేణు, యం.వెంకన్న, చిదుముల జానారెడ్డి, లక్కం ఏడుకొండలు, హుస్సేన్ గౌడ్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఓసీ అందజేత



చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే హరిప్రియ

కామేపల్లి: పండితాపురం గ్రామానికి చెందిన బొగ్గారపు యాదగిరి అనారోగ్యానికి గురిగాక వైద్య ఖర్చుల నిమిత్తం మంజూరైన రూ.2.50 లక్షల ఎల్ఓసీని ఆదివారం ఇల్లెందు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బాధిత కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే హరిప్రియానాయక్ అందజేశారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యేకు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

అప్రకటిత విద్యుత్ కోతలను ఎత్తివేయాలి

కామేపల్లి: అప్రకటిత కోతలను తక్షణమే ఎత్తివేసి రైతులకు నాణ్యమైన విద్యుత్‌ను అందించాలని లేకుంటే ఆందోళన తప్పదని బీజేపీ మండలాధ్యక్షుడు జర్పుల రామారావు డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ఆరుగాలం కష్టపడి పంటలు పండిస్తున్న రైతులను విద్యుత్ అధికారులు వేధిస్తున్నారని, అప్రకటిత కోతలు విధిస్తూ చేతికొచ్చిన పంటలను నాశనం చేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో పోలూరి రామచంద్రయ్య, భాగం రంగారావు, భూక్యా శ్రీనునాయక్, కొమ్మినేని భద్రయ్య, శ్రీను, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పద్మశాలీ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం

ఖమ్మంరాపర్తినగర్: ఖమ్మం నగర ఎన్నెస్పీ క్యాంపులో గల డీపీఆర్సీ భవనం నందు జిల్లా పద్మశాలీ ఉద్యోగుల విభాగం ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం రచ్చా శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమ్మేళనంలో ముఖ్యఅతిధిగా మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ పద్మశాలీలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని, వారిని రాజకీయంగా ఎదగడానికి తనవంతు కృషి చేస్తానన్నారు. ఈసమావేశంలో ఖమ్మం జిల్లా పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు 24వ డివిజన్ కార్పొరేటర్ కమర్తపు మురళి, జిల్లా గౌరవాధ్యక్షులు బొమ్మా రాజేశ్వరరావు, జిల్లా ప్రధానకార్యదర్శి చిలకమర్రి శ్రీనివాస బాబు, జిల్లా ఉద్యోగ విభాగం ప్రధాన కార్యదర్శి డి.వెంకటేశ్వర్లు, నాగరాజు, నాగేశ్వరావు, జగదీష్, జనార్దన్, బండారు శ్రీనివాసరావు, సత్యనారాయణ, కొండల్‌రావు, సంపత్, వీరభద్రం, సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం



తిరుమలాయపాలెం: ఆట పాటలతో సందడి చేస్తున్న పూర్వ విద్యార్థులు

తిరుమలాయపాలెం: మండలంలోని తిరుమలాయపాలెం జెడ్పీహెచ్ఎస్ 1989–90 పదో తరగతి బ్యాచ్‌కి చెందిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం జరిగింది. వేర్వేరు ప్రాంతాల్లో ఉద్యోగులుగా, వ్యాపారులు స్థిరపడిన పూర్వ విద్యార్థులు పాఠశాలకు చేరుకుని స్నేహితుల యోగ క్షేమాలను తెలుసుకుని ఆనాటి మధుర జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించుకున్నారు.



ఖమ్మం సహకారనగర్: సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు

ఖమ్మం సహకారనగర్: మండల కేంద్రమైన రఘునాథపాలెం జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 1992–93వ విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు నగరంలోని ఓ హోటల్‌లో ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. పూర్వ విద్యార్థులు సంధ్యారాణి, సరోజిని,సునీత, సత్యవతి, వరలక్ష్మీ, వెంకటేశ్వర్లు, ప్రసాద్, రామకృష్ణ, నర్సింహరావు, నాగేశ్వరరావు, శ్రీను, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

అధ్యాపకుల క్రమబద్ధీకరణ చరిత్రాత్మకం

- మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్



ఖమ్మం మయూరిసెంటర్: అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పువ్వాడ



సమ్మేళనంలో మాట్లాడుతున్న అజయ్‌కుమార్

ఖమ్మం సహకారనగర్: ఉమ్మడి రాష్ట్రంలో అనేక బాధలు పడుతున్న కాంట్రాక్ట్ అధ్యాపకులను రాష్ట్రం ఏర్పడిన తర్వాత క్రమబద్ధీకరణ చేయటం చరిత్రాత్మక నిర్ణయం అని రాష్ట్ర రోడ్డు రవాణాశాఖామంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. ఆదివారం నగరంలోని ఎస్‌బీఐటీ కళాశాలలో ఉమ్మడి ఖమ్మం జిల్లా తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్– 475 అధ్వర్యంలో జరిగిన 'విద్యారంగంలో నూతన అధ్యాపక పాత్ర' అనే అంశంపై సదస్సు నిర్వహించారు. విద్యావేత్త గుండాల కృష్ణ, అందే సత్యం, ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు శ్రీనివాస్, నయీమ్ పాషా, సతీష్, నాయకులు కాసాల నాగేశ్వరరావు, శ్రీనివాస్, కుప్పిశెట్టి సురేష్, కొండా వినోద్ బాబు , మురళీకృష్ణ, నందికొండ వెంకన్న పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక...

ఖమ్మం జిల్లా తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్– 475 జిల్లా గౌరవ అధ్యక్షుడిగా ఐ.కృష్ణార్జునరావు, అధ్యక్షుడిగా గుమ్మడి మల్లయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పోలూరు మురళీకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా కొండ వినోద్ బాబు, కోశాధికారిగా కె.భాస్కర్, రాష్ట్ర కమిటీ సభ్యులుగా రజియా, కంచర్ల శ్రీకాంత్, షాహినా బేగం, జి.నరసింహారావు తదితరులతో కమిటీని ఎన్నుకున్నారు.

నాలుగో తరగతి ఉద్యోగులకు అండగా..

రాష్ట్ర ప్రభుత్వ నాలుగో తరగతి ఉద్యోగులకు అండగా ఉంటుందని మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. నగరంలోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో తెలంగాణ నాలుగో తరగతి ఉద్యోగుల జనరల్ బాడీ సమావేశాన్ని నిర్వహించారు. నాల్గో తరగతి ఉద్యోగుల సొసైటీ అధ్యక్షుడు కోడి లింగయ్య, సంఘం జిల్లా అధ్యక్షుడు గుగులోతు బిక్కు లు, జిల్లా కార్యదర్శి వెంకటరమణ, నాయకులు అజ్మత్ బేగం, అంజమ్మ, వసంతరావు, వెంకటేశ్వరరావు, కృష్ణయ్య, దుర్గారావు పాల్గొన్నారు.

అభివృద్ధికి అడ్డంపడితే సహించేది లేదు...

ఖమ్మం మయూరిసెంటర్/ ఖమ్మంఅర్బన్: ఖమ్మం నియోజకవర్గంలో ఏ నియోజకవర్గంలో చేపట్టని విధంగా నిధులు తీసుకొచ్చి నలుమూలల సమాన అభివృద్ధి సాగిస్తున్నట్లు దీనికి కొంతమంది అడ్డం పడే ప్రయత్నాలు చేస్తున్నారని ఇలాంటి విషయంలో సహించేదిలేదని మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని పలు డివిజన్లలో శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, సుడా చైర్మన్ విజయ్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ దోరెపల్లి శ్వేత, డీఈలు నవ్య జ్యోతి, రంగారావు, దేవభక్తుని కిషోర్ బాబు, వాంకుడోతు సురేష్ నాయక్, గొల్లపూడి హరికృష్ణ, ఆత్కురి హనుమాన్, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

రఘునాథపాలెం: మండలంలోని బూడిదంపాడు మంచుకొండ గ్రామాల్లో మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి, మంచుకొండ కేంద్రంలో రూ.31 కోట్లతో రోడ్లు నిర్మాణపనుల శంకుస్థాపన పైలాని ప్రారంభించి మాట్లాడారు. జెడ్పీటీసీలు భూక్యా గౌరీ, ప్రియాంక, ఎంపీటీసీ వల్లభనేని సత్యవతి, తేజావత్ రాణి, సర్పంచులు వాంకుడోత్ విజయ, ఎస్‌కె.మేరా, ఆత్మచైర్మన్ భూక్యా లక్ష్మణ్ నాయకులు, సొసైటీ చైర్మన్ మందడపు సుధాకర్, మందడపు నరిసింహరావు, మాధవరావు, వెంకటప్పారావు, సైదులు, శంకర్, ఆర్‌కె.పీఆర్ ఈఈ శ్రీనివాసరావు, ఎంపీడీఓ రామకృష్ణ, ఏఈలు ఆదిత్యారాజు, మద్దినేని వెంకటరమణ, పిన్నికోటేశ్వరరావు, కుర్రా భాస్కరరావు, మెంటం రామారావు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే ధ్యేయం



ఖమ్మంరూరల్: శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే ఉపేందర్‌రెడ్డి

ఖమ్మంరూరల్: సీఎం కేసీఆర్ గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా వివిధ అభివృద్ధి పథకాలు, పనులకు వేల కోట్ల రూపాయల నిధులు ఇవ్వడం ఎంతో ఆనందదాయకమని ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి అన్నారు. . మండలంలోని ఇందిరమ్మ కాలనీలో, పెదతండా, సప్తగిరినగర్, ఏదులాపురం, కస్నాతండాలలో సీసీరోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో సుడా డైరెక్టర్ గూడా సంజీవరెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బెల్లం వేణు తదితరులు పాల్గొన్నారు.

కూసుమంచి: మండలంలోని చేగొమ్మ- కొండాపురం బీటీ రహదారి పనులతో పాటు గ్రామంలో నిర్మించే సీసీ రహదారి పనులకు ఎమ్మెల్యే కందాల ఉపేందర్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. అనంతరం గ్రామంలోని గంగమ్మ తల్లి ఆలయంలో పూజలు నిర్వహించి విరాళాలు అందించారు. ముత్యాలగూడెంలోని కంఠమేశ్వర స్వామి ఆలయాన్ని కూడా ఎమ్మెల్యే సందర్శించి విరాళం అందించారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీపీ బాణోత్ శ్రీనివాస్ నాయక్, డీసీసీబీ డైరెక్టర్ ఇంటూరి శేఖర్, మల్లీడు వెంకటేశ్వర్లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

పైపులైన్ నిర్మాణానికి శంకుస్థాపన..

తిరుమలాయపాలెం: మండలంలోని బచ్చోడుతండా పరిధిలోని భక్తరామదాసు పైపులైన్ నుంచి ఎస్సారెస్పీ కాల్వకు అనుసంధానం చేసేందుకు రూ.1.19 కోట్లతో చేపడుతున్న పైపులైన్ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే కందాల ఉపేందర్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. అనంతరం రాజారం తుమ్మగూడెం రహదారి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మంగీలాల్, డీఈ బాణాల రమేష్‌రెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

ఆప్ ఎన్నికల ఇన్‌చార్జ్‌ల నియామకం

నేలకొండపల్లి: ఆమ్ ఆద్మీ పార్టీ మండల ఎన్నికల ఇన్‌చార్జ్‌లను నియమించినట్లు పార్టీ పాలేరు ఇన్‌చార్జ్ సుమర్తి శ్రీనివాస్ తెలిపారు. మండల కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... డివిజన్‌కో ఇన్‌చార్జ్‌గా కనకపూడి రవికుమార్, నేలకొండపల్లి ఇన్‌చార్జ్‌గా సాయినాథ్, కూసుమంచి ఇన్‌చార్జ్‌గా టి.రవి, తిరుమలాయపాలెం ఇన్‌చార్జ్‌గా ఆర్.పుల్లయ్య, ఖమ్మం రూరల్ ఇన్‌చార్జ్‌గా భాస్కర్‌చారీ, సాధిక్‌పాషాలను నియమించినట్లు ప్రకటించారు. మహిళ కమిటీ కన్వీనర్లుగా టి.రత్న, మౌనికలను నియమించారని తెలిపారు. పార్టీ విజయానికి బూత్ లెవల్ ఏజెంట్లను సర్వం సిద్ధం చేసినట్లు తెలిపారు.

నర్గీస్‌కు నోబెల్‌పై హర్షం

ఖమ్మంమయూరిసెంటర్: నోబెల్ శాంతి బహుమతి 2023కుగాను మహిళల అణచివేత, మానవ హక్కుల కోసం పోరాడిన నర్గీస్ మహమ్మదికు రావడంపై ఎన్ఎఫ్ఎస్‌ఐడబ్ల్యూ హర్షం వ్యక్తం చేసింది. ఆదివారం సీపీఐ కార్యాలయంలో తాటి నిర్మల అధ్యక్షతన జరిగిన సమావేశంలో పోటు కళావతి మాట్లాడుతూ.. నర్గీస్‌కు నోబెల్ దక్కడమంటే ఆమె పోరాటానికి లభించిన గుర్తింపు అన్నారు. మహిళా సమాఖ్య జిల్లా నాయకురాలు సిహెచ్ సీతామహాలక్ష్మీ పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు రాజీనామా

కామేపల్లి: తాళ్లగూడెం ఉపసర్పంచ్ పుచ్చకాయల సత్యనారాయణ బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసినట్లు ఆదివారం విలేకర్లకు తెలిపారు. ఎమ్మెల్యే బానోత్ హరిప్రియానాయక్ గెలుపు కోసం ఎంతో కష్టపడ్డామని, ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత తమని పట్టించుకోలేదని, అంతేకాక గ్రామంలో అభివృద్ధి పనులకు అడ్డుపడుతుందని ఆమె తీరు నచ్చకే రాజీనామా చేశానన్నారు.

ఉచిత వైద్యశిబిరం

నేలకొండపల్లి: స్థానిక రావెళ్ల భవన్‌లో ఆదివారం నిర్వహించిన నెల నెల వైద్య శిబిరం విజయవంతమైంది. నూతక్కి గంగాధర్‌రావు సేవా కమిటీ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 135 మందికి పరీక్షలు నిర్వహించి రూ.100 లకే నెలకు సరిపడా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు అనిల్‌కుమార్, ధర్మేంద్ర, బండి పుష్పలత, నాగేశ్వరరావు, తానీషా, ఈగ అనిల్‌కుమార్, సీపీఎం మండల కార్యదర్శి కె.వీ.రెడ్డి, గుడవర్తి నాగేశ్వరరావు, మంకెనపల్లి నరసింహరావు, వల్లంచెట్ల భాస్కర్‌రావు, ఏలూరి రామారావు, దండా సైదారావు, సామాల మల్లిఖార్జున్‌రావు, ధీరవత్ నాగేశ్వరరావు, సతీష్, అబ్దుల్లా, రషీద్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మ చీరలు పంపిణీ

ఖమ్మంమయూరిసెంటర్: నగరంలోని 23వ డివిజన్‌లో స్థానిక కార్పొరేటర్ షేక్ మక్బూల్ స్థానిక మహిళలకు ఆదివారం బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పల్లా రోజ్‌లీనా, షకీనా, జాన్సీ, సుభద్ర, మహేశ్వరి , రేష్మ, రేషన్ డీలర్ వీరభద్రరావు, హరి, అంగన్వాడీ టీచర్ విజయ తదితరులు పాల్గొన్నారు.



ఖమ్మంమయూరిసెంటర్: చీరలు పంపిణీ చేస్తున్న మక్బూల్

ఖమ్మంఅర్బన్: నగరంలోని 2వ డివిజన్ పరిధి పాండురంగాపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బతుకమ్మ చీరెల పంపిణీ కార్యక్రమాన్ని ఖమ్మం అర్బన్ సివిల్ సప్లై డీటీ మహ్మద్ అబ్దుల్ నిస్సార్ ప్రారంభించారు. ఈ పంపిణీలో ఖమ్మం రూరల్ సివిల్ సప్లయి అధికారి నరేశ్, కార్పొరేటర్ దండా జ్యోతిరెడ్డి, యల్లయ్య, నాయకులు కుర్రా మాధవరావు, ఉపాధ్యక్షుడు చిలుమూరు కోటి, షేక్ రజీం, షేక్ మధార్, తీగల సతీశ గౌడ్ పాల్గొన్నారు.



ఖమ్మంఅర్బన్: పాండురంగాపురం పాఠశాలలో..